

ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం | 21 | జూన్ | 2025 | పేజీలు : 6




# విధులలో అప్రమత్తతతో వ్యవహరించాలి

4

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- విలేజ్ పోలీసు విధానాన్ని పటి ష్టంగా అమలు చేయాలి
- విలేజ్ పోలీసు విధానాన్ని పటి ష్టంగా అమలు చేయాలి
- విధులలో క్రమశిక్షణ,సమయ పాలన తప్పనిసరి

# రైతులకు బాసటగా "రైతు భరోసా"

## గురువారం నాటికీ రూ.200.01 కోట్లు నిధుల జమ

### కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 20 ( ప్రజాజ్యోతి ) :** వానాకాలం సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం ద్వారా జిల్లా రైతులకు మద్ధతు అందించేందుకు భారీగా నిధులు విడుదల య్యాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురు వారం నాటికి నిర్మల్ జిల్లాలో రైతుల ఖాతాల్లోకి రూ. 200.01 కోట్ల నిధులు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డిబిటి) పద్ధతిలో విజయవంతంగా జమ అయినట్లు కలెక్టర్ వెల్లడిం చారు. జిల్లాలో ఉన్న మొత్తం 1,86,400 మంది రైతుల్లో 1,70,114 మందికి ఈ పథకం ద్వారా నిధులు అందినట్లు తెలిపారు. మిగిలిన రైతుల ఖాతాల్లో కూడా త్వరలోనే నిధులు జమ కాబోతున్నాయని చెప్పారు. ఈ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి భారం తగ్గే అవకాశం లభిస్తుందని, దీంతో పంటల సాగు పనులు వేగంగా ప్రారంభించ గలుగుతున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. పంటలు పండించే ప్రతి రైతుకు చివరి గుంట భూమి వరకూ రైతు భరోసా అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పంట ప్రారంభానికి ముందే నిధులు జమ కావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.



4

## ప్రకృతి ఆరాధ్య దైవమైన సరస్వతి దేవి పండగ

## కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు


# గిరిజనులకు అందేలా ప్రత్యేక చొరవచూపాలి



- సికిల్ సెల్‌పై అవగాహన కల్పించాలి
- పీఎం జన్మాన్ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- సదస్సులలో తమ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను సమర్పించి సమస్యలను పరిష్కరించుకోవాలి
- రాష్ట్ర ప్రభారి అధికారి డిప్యూటీ సెక్రటరి గణేష్ నిరంజన్

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 20, (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గిరిజనులకు అందే లా ప్రత్యేక చొరవ చూపి అవ గాహన కల్పించాలని, సైకిల్ సేల్ పై మరింత అవగాహన కల్పించాలని, పీఎం జన్మాన్ సదస్సులను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని, సద స్సులలో తమ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను సమర్పించి సమస్యలను పరి ష్కరించుకోవాలని రాష్ట్ర ప్రబా రి అధికారి, డిప్యూటీ సెక్రటరీ గణేష్ నిరంజన్ స్పష్టంచేశారు.

మిగతా 2లో..




## అక్రమ మట్టి తవ్వకాలపై

# చర్యలు సాధ్యమేనా...

2

- అక్రమార్కులపై చర్యలకు అధికారుల కసరత్తు
- అడ్డుకునే యోచనలో అధికారపార్టీ నేతలు

## బాసరలోని ఆర్య వైశ్య సత్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం



**బాసర జూన్ 20 (ప్రజాజ్యోతి) :** బాసర ఆర్యవైశ్య సత్రం కాంగ్రెస్ పార్టీ సమావేశంలో హాజరైన ముథోల్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యేలు నారాయణ రావు, పటేల్, విఠల్ రెడ్డి, మాజీ మంత్రి వేణుగోపాల చారి. హాజరైన ముథోల్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు. తెలంగాణ జాతీయ గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. వచ్చే స్థానిక ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 80 శాతం గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలు రైతుభరోసా, ఇందిరమ్మ ఇల్లు,ఆహార భద్రత కార్డుల జారీ, మహాలక్ష్మి పథకం, హామీలను కట్టుబడి విడతలవారీగా హామీని నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి,అని అన్నారు.

## అంగన్వాడీ కేంద్రం అకస్మిక తనిఖీ



**సిరికొండ, జూన్ 20 (ప్రజాజ్యోతి):** సిరికొండ మండలంలోని సోన్ పల్లి పల్లి అంగన్వాడీ కేంద్రం ను సిరికొండ మండల తహసీ ల్దార్ తుకారాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతీ రోజు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఇచ్చే పౌష్టికాహారం సరుకులు పరిశీ లించారు. అంగన్వాడీ కేంద్రం పరిశుభ్రంగా ఉండడం పట్ల ఆయన సం తృ ప్తి వ్యక్తం చేశారు. ప్రతిరోజు బాలింతలకు, గర్భిణీలకు పౌష్టి కాహార పదార్థాలు తప్పకుండా అందించాలని సూచించారు. పిల్లలకు పౌష్టికాహారం సమ యానికి అందించాలని సూ చించారు. అంగన్వాడి కేంద్రం లో ఆయా లేక పోవడం వల్ల రెండు పనులు కూడా తానే చేయాల్సి వస్తుందని ఒక ఆ యాను నియమించాలని అంగన్వాడీ టీచర్ కోరారు.

# పథకాలు గిరిజనులకు అందేలా ప్రత్యేక చొరవ చూపాలి






(మొదటి పేజీ తరువాయి... )

దర్తి అబ జనభాగి దారి అభి యాన్ అవగాహన శిబిరానికి శుక్రవారం ఐటీడీఏ ఉట్నూర్ కార్యాలయానికి విచ్చేసిన రా ష్ట్ర ప్రభారి అధికారి డిప్యూటీ సెక్రటరి గణేష్ నిరంజన్ ను పూల మొక్క అందించి ఐటిడి ఎ ప్రాజెక్టు అధికారిణి ఖుష్బు గుప్తా ఘనంగా స్వాగతం పలి కారు. దంతన్ పల్లి, కోలంగూ డ, కమ్యూనిటీ హాల్ లో ఏర్పా టు చేసిన సమావేశానికి హాజ రై దాల్ మిల్ గురించి శిక్షణా పొందుతున్న వారిని అడిగి తె లుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రైమ్ మినిస్టర్ జన్ జాతి ఆది వాసి న్యాయ మహా అభియా న్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్యూ ఎడిషన్ స్కిల్స్ ట్రె నింగ్ దాల్ మిల్ మేనేజ్ మెంట్ ప్రాసెసింగ్ శిక్షణ పొందుతున్న వారితో సమావేశం నిర్వహించి పీఎం జన్మాన్ స్కీమ్‌లో భాగమైనటువంటి వీడీవీకే అనగా వందన వికాస్ కేంద్రము పివిటి జీలు అయినటువంటి గిరిజ నుల కోసం ఏర్పాటు చేయబడిన ఈ ప్రోగ్రాం యొక్క ముఖ్య ఉద్దేశం గిరిజనులు కొలాం, తో టి ఈ మూడు తెగలకు సంబం ధించిన గిరిజనులను ఆర్థికం గా బలోపేతం చేయడానికి ఈ ప్రోగ్రామ్‌ను ప్రారంభించటం జరిగింద న్నారు. జిల్లాలో 1 విడి వికె కి 50 మంది చొప్పున మొత్తం 25 విడివికే గ్రామాలను గుర్తించి వారికి అందుబాటులో ఉన్న వనరులను ఉప యోగిం చి వారు ఎన్నుకున్న వ్యాపారా నికి సంబంధిత శిక్షన ను వారికి నేర్పించి ప్రతి సభ్యుడు కూడా వ్యాపార నిర్వహణకి సంసిద్ధులుగా జనశిక్షణ సంస్థ వారు, ఐటిడిఏ ఉట్నూర్ వారి సహ కారం తో తయారు చేశారు.ఈ శిక్షనను తీసుకున్న ప్రతి గిరిజ న సభ్యులు నేడు అన్ని శిక్షణ లు పూర్తి చేసుకొని త్వరలో వారి కోసం ఏర్పాటు చేయబడే వ్యాపార యూనిట్ కోసం సిద్ధంగా ఉన్నారు. అంతకుముందు వైద్యాధి కారులు ఏర్పాటు చేసి న సికిల్ సెల్ శిబిరాన్ని పరిశీ లించి ఎంతమంది సికిల్ సెల్ వ్యాధిబారిన పడిన వారి వివ రాలను ఆరాతీశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ జన్మాన్ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా అవగాహన కల్పించాలని, జన్మాన్, జూజా పథకాలను భా గంగా జిల్లాలోని 16 మండ లాలలో మౌళిక వసతుల కల్పనపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగు తున్నదని, ఈ అవగాహన సద స్సులలో వివిధ రకాల దరఖాస్తులను ప రిశీలించి, వాటిని నిర్ణీత కాలం లో పరిష్కరించి చర్యలు చేప ట్టడం జరుగుతుందని తెలిపా రు. ఈ పథకం ప్రధాన లక్ష్యం ఎంపిక చేయబడిన గ్రామాల్లో అన్ని రకాల వసతులను సమ గ్రంగా మెరుగుపరచడం కోసం కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రా ధాన్యతను ఇస్తుందని అన్నారు. ప్రపంచ సికిల్ సెల్ నినో త్సవంను పురస్కరించుకొని సికిల్ సెల్ నిర్మూలన లక్ష్యంగా ఈ నెల 30 వరకు వైద్య పరీక్ష లు నిర్వహి స్తున్నామని, 1లక్ష 30 వేలల్లో 52 మంది సికిల్ సెల్ వ్యాధి కి గురైన వారికి ట్రీ ట్మెంట్ అందిస్తున్నామని వై ద్యాధికారి నరేందర్ రాథోడ్ తె లిపారు .ఈ సందర్భంగా గ్రామ స్తులు వివిధ సమస్యలను డి ప్యూటీ సెక్రటరి దృష్టికి తేగా సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న పథకాలను ముఖ్యంగా గిరిజన ప్రజలకు చే రువయ్యేలా అన్ని శాఖల సమ న్వయంతో పనిచేసి అభివృద్ధి పథం లో ముందు కెళ్లాలని అ న్నారు. మీ సేవ ద్వారా చిన్నా రులు, ఇతరులు జాబ్ కార్డ్, ఆ ధార్ కార్డు, క్యాస్ట్, బర్త్ సర్టిఫికె ట్లపై అవగాహన కల్పించి నమోదు చేసుకునేలా దరఖా స్తులు సమర్పించేలా చూడాల ని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ ఖుష్బూ గుప్తా, సబ్ కలెక్టర్ యువరాజ్, డిటి డబ్ల్యూఓ తిరుపతి, మాజీ సర్పం చ్, ఎఫ్ డి ఓ రేవంత్, రాయి సెంటర్ సార్మేడి దుర్గ పటేల్, ఏపిఒ, తదితరులు, పాల్గొన్నా రు.

## రాయిగూడలో హైమాస్ లైట్‌లు



**సిరికొండ, జూన్ 20, (ప్రజాజ్యోతి):** సిరికొండ మండలంలోని ఆ ది వాసి గిరిజనుల గ్రామ మైన రా యిగూడ లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అధ్వర్యంలో రెండు హైమాస్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ లైట్‌లను గ్రామ ప టేల్, మహాజన్, దేవరిలతో కలిసి స్థానిక బిఆర్ఎస్ నాయకులు పెందూర్ లక్ష్మణ్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ పం ద్రం హన్మంత్ రావు, దేవరి పం ద్రం శ్రీకాంత్, మహాజన్ సిడం మదన్, ఆత్రం శంబు, మాజీ ఉప సర్పంచ్, ఆత్రం హన్మంత్ రావు, పంద్రం విజయ్, తదిత రులు పాల్గొన్నారు.

## ఐదు ఎకరాల వరకు రైతుల ఖాతాలలో రైతు భరోసా

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**కొమరం భీం జిల్లా ప్రతినిధి, జూన్ 20 (ప్రజాజ్యోతి):** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద జిల్లాలో 5 ఎకరాల వరకు భూమి గల రైతుల ఖాతాలలో రైతు భరోసా నగదు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు వ్యవసాయ పనులలో నిమగ్నమైన వేళ ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించడంతో రైతులు ఆనందంగా ఉన్నారని తెలిపారు. జిల్లాలోని 1 లక్ష 42 వేల 386 మంది రైతులకు మరో 64 కోట్ల 30 లక్షల రూపాయల పెట్టుబడి సహాయం అందించవలసి ఉండగా, శు క్రవారం జిల్లాలో 5 ఎకరాల వరకు భూమి గల రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందని త్వరలోనే మిగతా వారికి అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అక్రమ మట్టి తవ్వకాలపై చర్యలు సాధ్యమేనా

### అక్రమార్కులపై చర్యలకు అధికారుల కసరత్తు

### అడ్డుకునే యోచనలో అధికారపార్టీ నేతలు

**ప్రజాజ్యోతి జూన్ 20 (ప్రజాజ్యోతి):** మండలంలోని ఆస్నాద్ గ్రామ పరిధిలో చెరువులే లక్ష్యంగా చేసుకొని అక్రమంగా మట్టి తవ్వకాలు నిర్వహిస్తూ సొమ్ము చేసుకుం టున్న అధికారపార్టీ నేతలపై చర్యలు చేపట్టేందుకు సంబం ధిత అధికారులు కసరత్తులు చేస్తుండగా, ఆస్నాద్ గ్రామా నికి చెందిన పలువురు మంత్రి ముఖ్య అనుచరులే అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నియోజకవర్గంలో అక్రమ దందాలు, అక్రమ ఇసుక మట్టి రవాణాకు చెక్ పెట్టేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తుండగా, ఆస్నాద్ గ్రామానికి చెందిన ఆయన ముఖ్య అనుచరులే పలువురు అక్రమా ర్కులకు కొమ్ము కాస్తూ చెరువులనే లక్ష్యంగా చేసుకొని రాత్రి వేళల్లో అక్రమ మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇటీవలే ఆస్నాద్ కోమట్ల కుంట చెరువులో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న మట్టి తవ్వకాలను అడ్డుకున్న వారిపై సైతం అక్రమార్కులు దాడికి ప్రయత్నం చేసారని, ఇదే విషయమై పలు వార్తా పత్రికల్లో కథనాలు వెలువడగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను అక్రమ ంగా చెరువుల్లో మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమా



చారం. ఆస్నాద్ చెరువుల్లో అక్రమ మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్న వారిని చెన్నూరు రెవెన్యూ కార్యాలయంలో హాజరు కావాలని సంబంధిత అధికారులు హెచ్చరికలు సైతం జారీ చేయగా, ఆస్నాద్ గ్రామానికి చెందిన పలువురు మంత్రి ముఖ్య అనుచరులు వారిపై చర్యలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, అక్రమ దందాలను కట్టడి చేయాలనే మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశాలకు సొంత పార్టీ నాయకులే తూట్లు పొడవడం స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మంత్రి ప్రతిష్టకు భంగం కలిగిం చేందుకే ఆయన అనుచరులు అక్రమార్కులపై అధికారుల చర్యలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారా లేకా అక్రమ మట్టి తవ్వకాల్లో వారికీ వాటా ఉందా అనే అనుమానాలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి.

### మంత్రి ఆదేశాలు సొంత పార్టీ నేతలే లెక్కచేయకపోవడం హాస్యాస్పదం



అక్రమ ఇసుక మట్టి తవ్వకాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు చేపడతామని మంత్రి వివేక్ ఆదేశించగా, సొంత పార్టీ నేతలే ఆయన ఆదేశాలను లెక్కచేయకపోవడం హాస్యాస్పదం. మంత్రి మాటలను లెక్క చేయకుండా చెరువుల్లో అక్రమ మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్న వారి అనుచరులపై చర్యలు తీసుకొని మంత్రి గడ్డం వివేక్ ఆయన మాటల్లో నిజాయితీని నిరూపించుకోవాల్సిన అవ సరం ఎంతైనా ఉంది.

**- ఎండీ నయాజ్, బీఆర్ఎస్వీ చెన్నూరు పట్టణ అధ్యక్షుడు**

# ఎంపీ గడ్డం వంశీకృష్ణను కలిసిన రివల్యూషన్ యూత్



**మందమర్రి, జూన్ 20 (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను రివల్యూషన్ యువజన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు అనిల్ భగత్ ఉపాధ్యక్షుడు అక్బర్‌లు కలిసి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం పెద్దపల్లి పార్లమెంట్ లో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నా ఎంపీ గడ్డం వంశీకృష్ణను రామగుండంలో కలిసి సీనియర్ పాత్రికేయులు మునీర్ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే సింగరేణి గని కార్మికులకు అందించే అవార్డులు మునీర్ పేరిట అందించాలని కోరారు. అలాగే కోల్ బెల్ట్ లో సింగరేణి సంస్థ నిర్వహిస్తున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాలతో నల్ల నేలలో నెలకొన్న సామాజిక సమస్యల పై అక్షర రూపం ఇస్తున్న జర్నలిస్టులకు మునీర్ పేరిట ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులు ప్రతి సంవత్సరం సింగరేణి సంస్థ అధ్వర్యంలో అందించాలని కోరారు. మునీర్ మృతి సమాజానికి తీరని లోటు అని, మునీర్ విగ్రహం ఏర్పాటు కోసం త్వరలో కోల్ బెల్ట్‌లో మునీర్ అబిమానులతో కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు అనిల్ భగత్ అక్బర్‌లు తెలిపారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ మునీర్‌తో తమ కుటుంబానికి మూడు తరాలుగా అనుబంధం ఉందని కాకా మునీర్ ను బేటా అంటూ సంబోధించేవారు అని గుర్తుచేసుకున్నారు. గడిచిన నాలుగు దశాబ్దాలుగా ప్రజల సమస్యలను నిరంతరం వెలుగులోకి తెస్తూ ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ మునీర్ ఎంతో శ్రమించారని తన జీవితం మొత్తం త్యాగాల దారిలో సాగిందని నల్ల నేల సింగరేణి నుండి ఢిల్లీ నోయిడా న్యూయార్క్ వరకు అంతర్జాతీయ అంశాలు పై అక్షరాలను సంధించి పాఠకులకు కనువిప్పు కలిగించారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల యోగక్షేమాల కోసం నిత్యం పరితపించే మునీర్ లేకపోవడం ప్రజలకు మాత్రమే కాదు తమకు వ్యక్తిగతంగా తీరని లోటు అని మునీర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. యూత్ సభ్యులు పొట్నూరి వంశీకృష్ణ, వాసిం, మాజీ కౌన్సిలర్ సుధాకర్, శ్రీనాథ్, గణేష్ తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలు

## ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్




**బెల్లంపల్లి , జూన్ 20 (ప్రజాజ్యోతి):** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రం లో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హతలు కలిగిన విద్యార్థినీ విద్యార్థులు ఈ నెల 13 నుంచి ఆగస్టు 13వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ ఏకాంబరం కోరారు. బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని పేర్కొన్నారు. బిఏ, బీకాం, బీఎస్సీ కోర్సులలో అడ్మిషన్లు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు వారికి నచ్చిన సబ్జెక్టులను ఎంచుకోవడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ఇంటర్మీడియట్ లేదా ఓపెన్ ఇంటర్ లేదా రెండేళ్ల ఐటిఐ లేదా పాలిటెక్నిక్ డిప్లమా చేసిన వారు కూడా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చేయడానికి అర్హులని తెలిపారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని సూచించారు. ప్రతి సంవత్సరం బెల్లంపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రం నుంచి వందల మంది విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసుకుని పట్టాలు పొందుతున్నారని వెల్లడించారు. స్థానికంగా లభిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్లను 9959269975, 9640279766, 9502262490 సంప్రదించాలని కోరారు.

# రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఆత్రం సుగుణక్క



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 20 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ 'సంవిధాన్ బచా వో ప్రోగ్రామ్' రాష్ట్ర కమిటీ చైర్మ న్ పి.వినయ్ కుమార్ అధ్యక్ష తన శుక్రవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశం లో ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్,'సంవిధాన్ బచావో ప్రోగ్రామ్' రాష్ట్ర కమిటీ సభ్య రాలు ఆత్రం సుగుణక్కతో పా టు పలువురు సభ్యులు, అన్ని జిల్లాల పరిశీలకులు, కార్పొరే షన్ చైర్మన్లు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశవ్యా ప్తంగా చేపడుతున్న 'సంవిధాన్ బచావో ప్రోగ్రామ్' ని ప్రజల్లోకి ఎలా తీసుకు వెళ్ళాలి,తదితర విషయాలపై సభ్యులు సుదీ ర్ఘంగా చర్చించారు. ప్రజాస్వా మ్యం, లౌకికవాదం, రాజ్యాంగం పరిరక్షణ కోసం 'జై బాపు', 'జై భీమ్', 'జై సంవిధాన్ అభి యాన్' కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా చేపట్టా లని తీర్మానించారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీం పాఠశాల ప్రవేశాల లక్కీ డ్రా



**కొమరం భీం జిల్లా ప్రతినిధి , జూన్ 20 (ప్రజాజ్యోతి):** కొమురం భీం జిల్లాలో గల (బిఏఎస్) బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పాఠశాల కొరకు గిరిజన విద్యార్థిని విద్యార్థులకు 2025 26వ సంవత్సరం విద్య అభ్యసించుటకు గాను జిల్లా అడిషనల్ కలెక్టర్ (ఏసీఎల్‌బి) ఆసిఫాబాద్ మరి తల్లిదండ్రుల సమక్షంలో మూడవ తరగతి ఐదవ తరగతి 8వ తరగతి విద్యార్థుల ప్రవేశాల కొరకు డ్రా అప్ లాట్ తీయడం జరిగింది ఇందులో 10 శాతం పివి టీజీ తెగలకు నాలుగు సీట్లు 10 శాతం ఏజెన్సీ గ్రామాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు నాలుగు సీట్లు 80 శాతం జనరల్ కేటగిరి గ్రామాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు 30 సీట్లు కేటాయించారు.







# ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం



**రామకృష్ణాపూర్, జూన్ 20 (ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కేఫోర్ గడ్డకు నివాసం ఉండే గోగర్ల భీమయ్య ఆటో డ్రైవర్ ఈనెల 9న అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం రామకృష్ణాపూర్ ఆటో యూనియన్ సభ్యులు తోటి ఆటో డ్రైవర్ కుటుంబాన్ని పరామర్శించి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సేకరించిన రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య, అధ్యక్షులు ఎనగంటి సంపత్, ఉపాధ్యక్షులు పాక అంజయ్య, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# మదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలను విజయవంతం చేయాలి

## జిల్లా సంక్షేమ అధికారి ఆడేపు భాస్కర్

**కొమరం భీం జిల్లా ప్రతినిధి , జూన్ 20 (ప్రజాజ్యోతి):** జాతీయ మదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వ పోలీస్ శాఖ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల సహకారంతో మదకద్రవ్యాల వాడకం రవాణాకి వ్యతిరేకంగా చేపట్టిన కార్యక్రమాలను ఈనెల 20 నుండి 26 వరకు నిర్వహించనున్న ప్రణాళికని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే సంబంధిత అధికారులతో జిల్లా కార్య అలయ సముదాయం కొమరం భీం ఆసిఫాబాద్ సమన్వయ సమావేశం నిర్వహించి విజయవంతం అయ్యేలా అధికారులను ఆదేశించారని ఈ కార్యక్రమాల నిర్వహణలో వివిధ శాఖల భాగస్వామ్యంతో నిర్వహించనున్న అవగాహన వారోత్సవ కార్యక్రమాలు 20 నుండి 26 తేదీ వరకు నిర్వహణ ఈ కార్యక్రమాలకు ఆసిఫాబాద్ జిల్లా ప్రజలు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ట్రాఫిక్ నియమలపై విద్యార్థులకు అవగాహన

## పట్టణ ఎస్సై జి రాజశేఖర్



**రామకృష్ణాపూర్, జూన్ 20 (ప్రజాజ్యోతి):** ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని పట్టణ ఎస్సై జి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని ఎస్.ఆర్.కే పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. రోడ్డుపై ట్రాఫిక్ నియమాలు ఎలా ఉంటాయో విద్యార్థులకు అర్థమయ్యేలా ట్రాఫిక్ డ్యూటీ (డ్రిల్) నిర్వహించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడరాదని వివరిస్తూ విద్యార్థులు తమ బాధ్యతగా తమ కుటుంబ సభ్యులకు, వారు నివసించే ఏరియాలో వాహనాలు నడిపే వాహనదారులకు హెల్మెట్ ఆవశ్యకత, ట్రాఫిక్ రూల్స్ అనుసరించే విధానం గురించి వివరించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సైజు రాజశేఖర్ తో పాటు అదనపు డబ్ల్యూఎస్సై లలిత, హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, కానిస్టేబుల్ శ్రీధర్, ఎస్.ఆర్.కే పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిబ్బంది విధులలో అప్రమత్తతతో వ్యవహరించాలి

**ఎస్పీ అఖిల్ మహాజన్**

**విలేజ్ పోలీసు విధానాన్ని పటి ష్టంగా అమలు చేయాలి**

**విధులలో క్రమశిక్షణ,సమయ పాలన తప్పనిసరి**

**స్టేషన్లోని ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన విధులను తప్ప నిసరిగా నిర్వహించాలి**

**ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ**






**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 20, (ప్రజాజ్యోతి):** విధులలో పోలీసు సిబ్బంది ప్ర తి ఒక్కరికి క్రమశిక్షణ,సమయ పాలన తప్పనిసరిగా ఉండాల ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శుక్రవారం ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి ఉద్దేశిం చి పలు సూచనలు చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్ ఆవ రణను పరిశీలించి పరిశుభ్రత తో పోలీస్ స్టేషన్ నిర్వహించా లని సూచించారు. కేసులలో ఉన్న వాహనాలను పరిశీలించి వాటి ప్రస్తుత స్థితి గతి పై ఆరా తీశారు. తదుపరి పోలీస్ స్టేష న్ ను పరిశీలించి రికార్డుల నవీ కరణలను ప్రతిరోజు క్రమం త ప్పకుండా నిర్వహించాలని సూ చించారు. పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన దర్యా ప్తు పూర్తి చేసి కోర్టులకు చార్జి షీటు దాఖలు చేయాలని తెలి పారు. గ్రామాలను సందర్శిస్తూ పోలీసు మీకోసం కార్యక్రమాల నిర్వహించాలని తెలిపారు. ప్ర తి గ్రామానికి విలేజ్ పోలీస్ ఆ ఫీసర్ ను కేటాయించి గ్రామాల లో జరుగుతున్న ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలి పారు. రానున్నది పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రతిఒక్క సిబ్బంది అప్రమత్తతతో వ్యవ హరిస్తూ, పూర్తి సంసిద్ధమై ఉం డాలని తెలిపారు. డయల్ 100, బ్లూ కోర్ట్, పెట్రోకార్ సి బ్బంది నిరంతరం గస్తీ నిర్వహి స్తూ ప్రమాదాలను నేరాల ని యంత్రణకు కృషి చేయాలని తెలిపారు. కోర్టుల లోపెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించి న ప్పుడే పోలీసుల పట్ల కోర్టుల నమ్మకం మరింత పెరుగుతుం దని సూచించారు. పోలీస్ స్టేష న్ కు వచ్చే ఫిర్యాదుదారుల ప ట్ల గౌరవంగా వ్యవహరిస్తూ బా ధితులకు సత్వరమే న్యాయం అందించే విధంగా పోలీసు అధి కారులను కేటాయించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఉట్నూర్ సీఐ జి మొ గిలి, ఎస్సై సాయన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పైపు లైనుకు మరమ్మతులు




**లక్ష్మణ చాంద, జూన్ 20 (ప్రజాజ్యోతి) :** మండలంలోని బాబాపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న పైపు లైనుకు శుక్రవారం రోజున ఎంపీడీవో రాథోడ్ రాధ మరమ్మతులను చేయించి మురికి కాల్వలను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అమీర్ ఖాన్, కార్యదర్శి చందు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి భవనాల నిర్మాణానికి నిధుల మంజూరు

**ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**



**బాసర, జూన్ 20 (ప్రజా జ్యోతి) :** ముధోల్ నియోజకవర్గంలో ఏడు అంగన్వాడి కేంద్రాలకు భవ నాల నిర్మాణానికి నిధులు మంజూ రైనట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. ఒక్క భవన నిర్మాణానికి 12 లక్షల రూపాయల నిధులు ఇవ్వన్నట్లు చెప్పా రు. బైంసా మండలంలోని సుంక్లి, కుభీర్ మండల కేంద్రం లోని మొదటి అంగన్వాడి కేంద్రం, కుంటాల మండలంలోని లింబ కె, లోకేశ్వరం మండలంలోని రాజురా, తానూర్, బాసర, ముధోల్ మండల కేంద్రాల్లో అంగన్వాడి భవనాల నిర్మాణానికి నిధులు మం జూరు కావడం జరిగిందన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి అంగన్వాడి కేంద్రాలు అద్దె గదుల్లో కొనసాగడం మూలంగా చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని సమస్యను దృష్టిలో ఉంచుకొని దశల వారీగా నిధులు మంజూరు చేయించనున్నట్లు చెప్పారు. ఏడు అంగన్వాడి కేంద్రాలకు 84 లక్షల రూపాయల నిధులు వచ్చాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు.

## వానరానికి అంత్యక్రియలు



**బోథ్, జూన్ 20 (ప్రజాజ్యోతి) :** బోథ్ మండలంలోని మర్లపెల్లి గ్రామంలో వానరానికి గ్రామస్తుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. మర్ల పెల్లి గ్రామంలో కోతి పైన కుక్కలు దాడి చేశాయి. దీంతో తీవ్ర గాయాలు అయ్యాయి. అది గమనించిన కొందరు ఇంగ్లకర్ నరేష్, సిరిసే ఆకాష్,కోసగంటి అభి అనే యువకులు వెంటనే గాయపడిన కోతిని బోథ్ పశు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ డాక్టర్ లేకపోవడంతో సిబ్బంది చికిత్స అందించారు. అనంతరము వానరం మృతి చెందినట్లుగా గ్రామ యువకులు తెలిపారు. ఖననం విషయంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సంబంధం అని చెప్పడంతో అక్కడికి తీసుకొని పోయా రు అక్కడ కూడా మా పరిధి కాదు అనడం తో అదిలాబాద్ తీసుకెళ్లాలని సూచించినట్టు తెలిపారు. దీంతో మృతిచెందిన వాన రాన్ని గ్రామ యువకులు గ్రామానికి తీసుకెళ్లి రామభక్తుల ఆధ్వ ర్యంలో భక్తి శ్రద్ధలతో మర్లపల్లి గ్రామం లో అంత్య క్రియలు చేశార. ఇలా కోతికి భక్తి శ్రద్ధలతో అంత్యక్రియలు చేసినందుకు గ్రామస్తులు యువకుల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో రామభక్తులు మర్లపల్లి గ్రామ యువకులు లాడెవర్ తుకారాం, నరేష్,ఆకాష్, అభి రామ హన ుమాన్ భక్తులు మాసం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులకు మంచి స్పందన

**సిరికొండ తహసీల్దార్ తుకారాం**



**సిరికొండ, జూన్ 20 (ప్రజాజ్యోతి) :** సిరికొండ మండలంలో జరిగిన రెవెన్యూ సదస్సులకు మిశ్రమ స్పందన లభించింది అని మం డల తహసిల్దార్ తుకారాం తె లిపారు. శుక్రవారం మండ లం లోని సోన్ పల్లి గ్రామం లో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మక రైతులు ఎదుర్కొం టున్న భూ సమస్యలు పరి ష్కారం కోసం రెవెన్యూ సద స్సులను ఏర్పాటు చేసిందని, మండలంలో జరిగిన భూ భార తి రెవెన్యూ సదస్సులకు రైతు ల నుండి మంచి స్పందన ల బించిందని, అనేక సమస్యలు ఈ రెవెన్యూ సదస్సులో తమ దృష్టికి వచ్చాయని, వాటిని ఉ న్నతాధికారుల దృష్టికి తీసు కు వచ్చి వారిని త్వరితగతిన పరి ష్కరించేందుకు, కృషి చేస్తాన ని అన్నారు.

# ప్రకృతి ఆరాధ్య దైవమైన సరస్వతి దేవి పండగ





**బాసర, జూన్ 20 (ప్రజా జ్యోతి):** బాసర సరస్వతీ నమోస్తుభ్యం అంటూ గ్రామస్తుల మహా అన్నదాన పండుగ ప్రారంభం ప్రకృతి ఆరాధ్య దైవమైన సరస్వతీ దేవి వేడుకను గ్రామస్తులు ఈరోజు ఘనంగా ప్రారంభించారు. విష్ణు స్వరూపమైన వ్యాస మహా రుషి ప్రతిష్టించబడిన సరస్వతి దేవి కొలువు తీరిన బాసర (వ్యాసపురి)లో అనాదిగా సాంప్రదాయ బద్ధంగా జరుపుకుంటున్న మొదటి పండుగఇది. ఇక్కడి ప్రాంతంలో పాడి పంటలు పిల్లాపాపలు సమృద్ధి గా పంటలతో ఉండాలని వర్షాకాలం ప్రారంభంలో సరస్వతి దేవుని కొలుస్తారు. వచ్చే శుక్రవారం ముందుగా అమ్మవారికి పుట్టింటి పట్టుచీర సమర్పించుకొని చేపట్టడం ఇక్కడి ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరుపుకునే పండుగ. ఇట్టి పండుగలో భాగంగా ఈరోజు శుక్రవారం కావడంతో అమ్మవారికి గ్రామస్తులు భాజా భజంత్రీలతో అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాదంగా పేలాలను గ్రామ పురవీధుల గుండా తిరుగుతూ అందరికీ ప్రసాదంగా వితరణ చేయడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమాన్ని ఈరోజు జరుపుకొని, ఏడు రోజులపాటు గ్రామంలోని గ్రామంలోని కులమత భేదం లేకుండా చిన్నా పెద్ద తేడా లేకుండా అందరి నుంచి స్వీకరించిన బియ్యాన్ని వచ్చే శుక్రవారం అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక భోజనాలను తయారుచేసి మహా ప్రసాదముగా అమ్మవారి పూజ అనంతరం అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు గ్రామస్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుంది. ఇట్టి పండుగ నిమిత్తంగా ఈరోజుగ్రామ పెద్దలు భాజా భజంత్రీలతో అమ్మవారి చెంతకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఈరోజు ప్రారంభించరు.

# ప్రభుత్వ క్రీడ పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక పోటీలు

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**కొమురం భీం జిల్లా ప్రతినిధి, జూన్ 20 (ప్రజాజ్యోతి):** క్రీడ పాఠశాలలో 2025 26 విద్యా సంవత్సరానికి గాను పాఠశాలలలో 4వ తరగతిలో ప్రవేశం కొరకు ఈ నెల 25వ తేదీన ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలు తెలిపారు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో హకీంపేట, కరీంనగర్ ఆదిలాబాద్ లలోని తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలలో విద్యార్థుల ఎంపిక కొరకు మండల స్థాయి పోటీలలో పాల్గొని మెరిట్ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఈ నెల 25వ తేదీన జిల్లా కేంద్రంలోని గిరిజన క్రీడా పాఠశాల మైదానంలో ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జూలై 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్ స్టాండింగ్ బ్రాడ్ జంప్ 800 మీటర్ల పరుగు, 6-10 మీటర్ల షటిల్ రన్ మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్ ఫ్లెక్సిబిలిటీ పరీక్షలతో పాటు ఎత్తు బరువు తో కలిపి మొత్తం 9 విభాగాలలో 27 మార్కులకు ఫిజికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, వయసు ధ్రువీకరణ బోన్ అబ్‌నార్మబ్నార్మలిటీస్‌లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు హకీంపేటలోని క్రీడా పాఠశాలలో 20 మంది బాలురు, 20 మంది బాలికలు కరీంనగర్ లోని క్రీడా పాఠశాలలో 20 మంది బాలురు, 20 మంది బాలికలు ఆదిలాబాద్ లోని క్రీడా పాఠశాలలో 20 మంది బాలురు, 20 మంది బాలికల సీట్ల కొరకు ఎంపిక పూర్తి పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇతర వివరాలకు 8008090626 నంబర్ లో సంప్రదించవచ్చని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ



**వాంకిడి, జూన్ 20 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండలంలో నీ, ఖీరిడి, తేజపూర్, సమేల గ్రామ పంచాయతీలోని లబ్ధిదారులకు ఇంది రమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసి అనంతరం భూమి పూజ చేసిన వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సెండే హనుమంతు, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ మాజీ అధ్యక్షులు దుర్గం జీవన్, సామల గ్రామ అధ్యక్షులు వద్గురే సంతోష్, నాగభూషణం, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ అదే వసంతరావు,జాడే మారుతీ, దుర్గం ఎక్నాథ్, మరియు గృహనిర్మాణ శాఖ ఏఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల కళ్ళు లో కలిపే మత్తుపదార్థాలను పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు

అయిదు గురుపై కేసు నమోదు



**ఖానాపూర్ జూన్ 20( ప్రజా జ్యోతి ) :** మహారాష్ట్ర నుండి నిర్మల్ జిల్లా మీదుగా జగిత్యాలకు తరలించి మత్తు పదార్థాలను పట్టు కున్నట్లు ఎక్సైజ్ శాఖ సీఐ రంగస్వామి తెలి పారు. నిర్మల్ ఎక్సజ్ ఇన్స్పెక్టర్ వివరాల ప్రకా రం జగిత్యాల జిల్లాకి చెందిన 5 గురు వ్యక్తులు అక్రమంగా మహారాష్ట్రలోని తానే జిల్లా లింబా వాలి గ్రామంలో తెల్ల గళ్ళలో కలిపే మత్తు పదార్థం అక్రమంగా క్లోరోహైడ్రాతే అల్ప్రో జోలం లని తయారు చేసి ఏరిటీగా కార్లలో 5 గురు మంది తరలిస్తుండగా నిర్మల్ జిల్లా లోని చిట్యాల గ్రామం సమీపన నేషనల్ హైవే మీదా పట్టుకున్నట్లు తెలిపారు. దొరికిన వారిలో బుర్ర రమేష్ గౌడ్,బాసుపల్లి రామ గౌడ్, బుర్ర రాజశేఖర్, కోటగిరి రాజన్న, ఎల్లందుల శ్రీని వాస్ ఉన్నారు. వ 425 కేజీల క్లోరోహైడ్రాతే 1.100 కేజీల అల్ప్రోజోలం 5 చరవాణిలు స్వాధీనం చేసుకున్నారు. వారి పై కేసు నమోదు చేసి రిమాండ్కి తరలించామన్నారు పట్టుకున్న వారిలో స్టేట్ టాస్క్ ఫోర్స్ ఎక్సజ్ ఎస్ ఐ బాలరాజ్, నిర్మల్ ఎక్సజ్ ఎస్ ఐ అభిషేకర్, సిబ్బంది వెంకటేష్, హరీష్, ఇర్ఫాన్,సాయన్న, రషీద్ ఖాన్, కౌసిక్, నితిన్ ఇతరులు ఉన్నట్లు రంగస్వామి తెలిపారు.

# అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇల్లు

### నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్



**లక్ష్మణ చాంద, జూన్ 20 (ప్రజాజ్యోతి):** ఇంది రమ్మ ఇళ్ల కోసం పేదలు ఎలాంటి ఆందోళన చెందవద్దని అర్హులైన వారందరికీ ప్రజా ప్రభుత్వం తప్పకుండా ఇల్లు మంజూరు చేస్తుందని నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం లక్ష్మణ చాంద మండల కేంద్ర ంలో ఇందిరమ్మ ఇల్లుకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకరి సురేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సమ్మెట రవి, గ్రామ అధ్యక్షులు సుంకరి గంగయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముద్రబోయిన వినేష్, కాంగ్రెస్ నాయకులు అట్ల చిన్న రాంరెడ్డి, శ్రీనివాసరెడ్డి, బిర్కుల నర్సయ్య, సిర్ర లింగన్న, సిరిపురం నాగేష్, బిట్లింగు రజనీకాంత్, వడ్ల శ్రీనివాస్ మైనార్టీ నాయకులు అజ్గర్, సత్యపాల్ రెడ్డి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మల్టిపర్పస్ సెంటర్‌ను సందర్శించిన ప్రత్యేక అధికారి గణేష్ నిరంజన్




24) **ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 20 (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం మారుతి గూడ పీవీ టీజిహాబిటేషన్ లోనూతనంగా నిర్మిస్తున్న మల్టీపర్పస్ సెంటర్ ను శుక్రవారం సాయంత్రం రా ష్ట్ర ప్రభారి డిప్యూటి సెక్రెటరీ గణేశ్ నిరంజన్, ఐటిడిఎ ప్రా జెక్టు అధికారిణి ఖుష్బూ గుప్తా తో కలసి పరిశీలించారు.పీఎం జన్ మన్ లో మంజూరైన 60 లక్షల రూపాయలతో నిర్మించి న మల్టీ పర్పస్ సెంటర్ లో మ ల్టిపర్పస్ హాల్, సబ్ సెంటర్, క్లాస్ రూమ్ , అంగన్వాడి సెంట ర్, ఆఫీసర్స్ రూమ్స్, టాయిలె ట్స్, కారిడార్స్ 6 గిరిజనుల సౌకర్యార్థం, వారి ఆరోగ్యం, మౌళిక వసతుల కల్పన, అభి వృద్ధి, శ్రేయస్సు కొరకు నిర్మించ డం జరిగిందనీ ఆన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధి కారులు, గ్రామస్తులు తదితరు లు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ కాలనీలోకి దుప్పి

### అటవీ శాఖకు అప్పగించిన స్థానికులు



**ఖానాపూర్ జూన్ 20 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని కొమరం భీమ్ చౌరస్తాలో గల డబుల్ బెడ్ రూమ్ కాలనీకి కుక్కలు వెంటాడడంతో అడవి నుండి దుప్పి తప్పించుకొని కాలనీలోకి చొరబ డింది దీంతో కాలనీవాసులు దాన్ని పట్టి అటవీ శాఖకు సురక్షితంగా అప్పగించారు గాయాలయ పాలైన దుప్పికి ప్రథమ చికిత్స నిర్వహించి ఖానాపూర్ ఎఫ్ఆర్ఓ కిరణ్ కుమార్ అడవిలోకి వదిలినట్లు తెలిసింది.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**బోథ్, జూన్ 20 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని స్థానిక కస్తూ రిబా సమీపంలోని చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఎల్ ప్రవీణ్ శుక్రవారం పేర్కొన్నారు. ఎస్సై ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం నిర్మల్ జిల్లా ఖానాపూర్‌కు చెందిన లోక రాజేందర్ రెడ్డి (53) అనే వ్యక్తి గతంలో కస్తూర్బా పాఠశాలలో నైట్ వాచ్ మెన్ గా పనిచేసేవారని తెలిపారు. ప్రస్తుతం కస్తూర్బా పాఠశాలలో ఎటువంటి పని చేయడం లేదని చెప్పారు. ముఖ్యంగా మృతి చెందిన వ్యక్తి పలు అనారోగ్య కారణాలతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు. దీంతో కుటుంబ సభ్యుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## వరల్డ్ విజన్ సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద మహిళ కుటుంబానికి చేయూత



**లక్ష్మణ చాంద, జూన్ 20 (ప్రజాజ్యోతి) :**మండలంలోని కంజర గ్రామంలో శుక్రవారం రోజున ఎంపీడీవో రాథోడ్ రాధ వరల్డ్ విజన్ ఇండియా సంస్థ అందించిన ఓ నిరుపేద మహిళ కుటుంబానికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయంతో నూతనంగా కిరాణా షాపును ప్రారంభించారు. వరల్డ్ విజన్ సంస్థ అందించిన సహకారాన్ని కుటుంబ సభ్యులు సద్వినియోగ పరచుకోవాలని సూచించారు. వరల్డ్ విజన్ సంస్థ అందించిన సహాయానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మరింతమంది పేదలకు ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అమీర్ ఖాన్, వరల్డ్ విజన్ సంస్థ మేనేజర్ బ్రహ్మన్న, కార్యదర్శి చందు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 20, (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా అమలు చేస్తున్న రైతు భరో సా పథకం వ్యవసాయ ఆధారి త ప్రాంత రైతులకు గత మూడు రోజుల నుండి వారి ఖాతా ల్లో రైతు భరోసా నిధులు జమ అవుతున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలి పారు.వానాకాలం - 2025 సీజ న్ కు సంబం దించి పంట పెట్టు బడి సాయం క్రింద రైతుల బ్యాంకు ఖాతా వివరా లను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్ట ల్ లో నమోదు చేశారని, ఈ వి వరాలకు అనుగుణంగా పెట్టు బడి సాయం కింద రైతుభరోసా పథకంలో భాగంగా 168238 రైతులకి గాను 342.3 కోట్లు కే టాయించడం జరిగిందని, తా జాగా శుక్రవారం వరకు 1,33, 808 మంది రైతులకి గాను 212.74 కోట్లు రైతుల ఖాతాలలో జమ చేయటం జరిగిందని కలెక్టర్ పేర్కొ న్నారు.

# పోలీసుల పిల్లలు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- ఐఐటి లో ర్యాంకు సాధించిన హెూంగార్డు కుమార్తెను శాలువా తో సన్మానించి అభినందించిన జిల్లా ఎస్పీ
- హెూంగార్డు కనక పునరామ్ కు మార్తె వైష్ణవి కి ఐఐటి అడ్వా న్సులో 1581 ర్యాంక్
- మిఠాయి తినిపించి అభినందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ





**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 20, (ప్రజా జ్యోతి):** పోలీసుల పిల్లలు ఉన్నత చదు వులు చదివి ఉన్నత స్థానాల కు ఎదగాలని జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ తెలియజేశారు. శుక్రవారం పోలీసు ముఖ్య కా ర్యాలయం లో విధులు నిర్వర్తి స్తున్న హెూంగార్డు కనక పునరా మ్ కుమార్తె కె వైష్ణవి ఐఐటి లో దేశంలోనే 1581 ర్యాంకును సాధించి ఐఐటి ముంబై లో జియో ఫిజిక్స్ కోర్సులో సీటు ను సంపాదించారు. ఈ సంద ర్భంగా విద్యార్థిని వారి కుటుం బ సభ్యులను జిల్లా ఎస్పీ స్వ యంగా పోలీసు ముఖ్య కార్యా లయానికి ఆహ్వానించి, శాలు వాతో సత్కరించి మిఠాయి తి నిపించి అభినందనలు తెలియజేశారు. ఇలాగే జీవితంలో మరిన్ని విజయాలు సాధించా లని ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో అదనపు ఎస్పి బి సు రేందర్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్ట ర్లు డి వెంకటి, ఎన్ చంద్రశేఖర్, పోలీస్ అసోసియేషన్ అధ్య క్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు రూ.8 లక్షల భద్రతా చెక్కు అందజేత

*బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ*

*మార్చి నెలలో అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఆర్ దిగంబర్*

శుక్రవారం పోలీసు ముఖ్య కా ర్యాలయం లో మార్చి నెలలో అనారోగ్యంతో మరణించిన ఆర్ దిగంబర్ కుటుంబ సభ్యు లకు భద్రత ద్వారా వచ్చిన ఎ నిమిది లక్షల రూపాయల వి లువ చేసే చెక్కును జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ అం దజేశారు. ఈ సందర్భంగా రిజ ర్వ్ హెడ్ కానిస్టేబుల్ ఆర్ దిగం బర కుటుంబ సభ్యులైన భార్య రాథోడ్ శోభ భాయి, కుమారు డు అరుణ్ కుమార్ లతో మా ట్లాడుతూ ఎలాంటి అత్యవస ర సమయంలోనైనా జిల్లా పో లీసు యంత్రాంగం అందుబా టులో ఉంటుందని హామీ ఇ చ్చారు. ప్రభుత్వం ద్వారా వ చ్చే లబ్ది త్వరగా వచ్చే విధంగా తగు చర్యలను చేయాలని పో లీసు అసోసియేషన్ అధ్యక్షు డు పెంచాల వెంకటేశ్వర్లు ఆదే శించారు. కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వ చ్చే విధంగా సిఫార్సులను వెంటనే పంపాలని ఆదేశించా రు. పెన్షన్ ప్రారంభం అయ్యేలా చూసుకోవాలన్నారు. వచ్చిన డబ్బును జాగ్రత్తగా వినియో గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, బి సూపరిండెంట్ సులోచన, అ ధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వ ర్లు, సిసి కొండ రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం దరఖాస్తుల ఆహ్వానం

*సివిల్స్ లో ప్రిలిమ్స్ పాసైన తెలంగాణ అభ్యర్థులు అర్హులు*

*ఈ నెల 23వ తేదీ నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ*

*మెయిన్స్ కు ఎంపికైన వారికి రూ.లక్ష చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం*

*సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ప్రకటన*



**రామకృష్ణాపూర్, జూన్ 20,(ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ సామాజిక బాధ్యతతో చేపట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నట్లు ఆ సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ శుక్రవారం తెలిపారు. ఈ మేరకు ఈ నెల 23వ తేదీ నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల విడుదలై సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణులైన సింగరేణి కార్మికుల పిల్లలకు కూడా రూ.లక్ష చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం అందించనున్నట్లు వెల్లడించారు. దేశంలోనే ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ పరీక్షకు సన్నద్ధమవుతున్న తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు ఆర్థిక ప్రతిబంధకాలను తొలగించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనతో సింగరేణి సామాజిక బాధ్యత నిధులతో గత ఏడాది ప్రారంభించిన ఈ పథకం మంచి ఫలితాన్ని ఇచ్చినట్లు ఆయన తెలిపారు.గత ఏడాది 140 మంది ప్రిలిమ్స్ పాసైన వారికి సాయం అందించగా 20 మంది మెయిన్స్ లోనూ ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని, ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారికి మరో లక్ష రూపాయల సాయం కూడా అందించామని, వారిలో ఏడుగురు సివిల్స్ లో సత్తా చాటారని వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో ఈ ఏడాది కూడా మరింత మందికి ప్రోత్సాహం అందించేందుకు దీన్ని కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు సింగరేణి వెబ్ సైట్ www.scclmines.comను సందర్శించి ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సివిల్స్ మెయిన్స్ పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులకు ఇది ఒక గొప్ప అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో ప్రవేశం కొరకు లక్కీడ్రా ద్వారా విద్యార్థుల ఎంపిక



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 20, (ప్రజాజ్యోతి):** శుక్రవారం ఉదయం 11 గంటలకి ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ భవన్‌లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా అమలు చేయబడుతు న్న బెస్ట్ అవైలబల్ స్కీంలో 1వ తరగతి, 5వ తరగతిలో ప్ర వేశలకోసం లక్కీ డ్రా ను నిర్వ హించారు. అదనపు కలెక్టర్ శ్యామల దేవి సమక్షంలో ఈ లక్కీ డ్రాను నిర్వహించారు. 1వ తరగతిలో 45 మంది విద్యార్థులను, 5వ తరగతిలో 47 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. కొత్తగా వచ్చిన ఎస్సీ వర్గీకరణ ప్రకారం విద్యార్థుల సెలెక్ట్ చేయడం జరిగిందని,ఈ లక్కీ డ్రాలో గెలుపొందినవారు జిల్లాలో ఎన్నుకోబడిన 7 ప్రైవే ట్ పాఠశాలల్లో ప్రవేశం కల్పించి 10వ తరగతి వరకు ఉచితంగా విద్యను అందించ బడు తుందని, ఈ లక్కీ డ్రాలో సెలెక్ట్ అయినా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకుని చిన్నారులు బాగా చదివి ఉన్నతస్థానానికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌సిడి సునీత, మనోహర్ ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, డిసిఓ లలిత, నారాయణ రెడ్డి, నర్సింగ్, పూర్ణ చందర్, ఎస్సీ కుల సంఘాల నాయకులు కొప్పుల రమేష్, నక్కరాం దాస్, మల్యాల మనోజ్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.